క్లుప్తంగా

నేలమర్రిలో బీఆర్‌ఎస్‌కు మూకుమ్మడి రాజీనామా

మునగాల : మండలంలోని నేలమర్రి గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీకి పలువురు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈమేరకు బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సంద్రాల లింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలు నచ్చక సుమారు ఆరుగురు తాజా వార్డు సభ్యుల ఆధ్వర్యంలో రెండు వందల మంది కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో తాజా మాజీ ఉపసర్పంచ్ కొతోజు కృష్ణచారి, తాజా మాజీ వార్డు సభ్యులు బట్టుపల్లి బ్రహ్మంగౌడ్, బత్తిని నాగయ్య, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గుడిపూడి వెంకన్న గౌడ్ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

'నాకా' ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాకా ప్రతినిధులు

కోదాడరూరల్ (అనంతగిరి) : అనంతగిరి మండల కేంద్రానికి చెందిన కారంగుల వెంకటమ్మ భర్త ఇటీవల చనిపోవడంతో ఆమె ఇద్దరు కుమార్తెలతో జీవిస్తోంది. పేదరికంలో ఉన్న వెంకటమ్మ కుటుంబ పరిస్థితిని కల్లు గీత కార్మి సంఘం నాయకులు తెలుసుకొని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (నాకా)కు తెలిపారు. దీంతో నాకా ప్రతినిధులు బట్టల దుకాణం పెట్టుకునేందుకు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని గురువారం వెంకటమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాకా ప్రతినిధులు నాతి గణేష్, కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బోడపట్ల సుదర్శన్, మట్టపల్లి సిద్ధయ్య, మట్టపల్లి శ్రీను, జయసుధ, సైదాబీ, మాదారమ్మ ఉన్నారు.

వృద్ధ మహిళకు అండగా..

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన నిరుపేద వృద్ధ మహిళ దొంతగాని భద్రమ్మ ఇల్లు వర్షానికి కురుస్తోంది. దీంతో మఠంపల్లి మండలం పెదవీడుకు చెందిన పూసపాటి నరసింహారావు– రేవతిల కుమారుడు రిషిత్ పుట్టినరోజు సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం భద్రమ్మకు రూ.1500 విలువైన పైకప్పు పట్టా, రూ.5 వేల నగదు అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మట్టపల్లి రవీందర్, వల్లపుదాసు కృష్ణ , దొంతగాని బుచ్చిబాబు, పిల్లి శివ శంకర్, యడవెల్లి నవీన్, కలాం సంపత్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రచారం

నడిగూడెం : మండలంలోని రత్నవరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడిబాట నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో తెల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జి.పద్మావతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సీఆర్‌పీ నందిగామ రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమాదేవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో 1900 దరఖాస్తులు

నేరేడుచర్ల : మండలంలోని గ్రామాల్లో ఈనెల 3వ తేదీ నుంచి 17 వరకు నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 1900 దరఖాస్తులు వచ్చినట్లు మండల తహసీల్దార్ సురిగి సైదులు తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాదాబైనామా, సర్వే నంబర్లు మిస్సింగ్‌లపై ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని, అత్యధికంగా దిర్శించర్ల రెవెన్యూ సదస్సుల్లో 416, అతి తక్కువగా జానలదిన్నలో 13 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుదారుల భూ సమస్యలను ఆగస్టు 14వ తేదీ లోగా పరిష్కరించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు.

చేతివృత్తుల కులాల వారిని ఏకం చేయాలి

హుజూర్‌నగర్ : చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాల వారిని ఏకం చేసి రాజ్యాధికారం సాధించాలని జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురానికి చెందిన పిల్లుట్ల లింగయ్యను జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం హుజూర్‌నగర్‌లో ఆయన నియామక పత్రం అందజేశారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

గరిడేపల్లి : మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా కోట దుర్గయ్య, ఉపాధ్యక్షులుగా ఆదినారాయణ, మట్టపల్లి, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రాంబాబు, సహాయ కార్యదర్శిగా కత్తి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి కుర్రి మహేష్, అధికార ప్రతినిధిగా కోట రవి, గౌరవ అధ్యక్షులుగా కోట నాగయ్య, కోట వెంకటేశ్వర్లు, గౌరవ కార్యదర్శిగా పోలేపల్లి వెంకన్న, కమిటీ సభ్యులుగా కడప వీరస్వామి, మచ్చ యశ్వంత్, నకిరేకంటి నరేష్‌ను ఎన్నుకున్నారు.

వంతెన నిర్మాణం.. కల సాకారం!

- వరద కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు
- ముమ్మరంగా నిర్మాణ పనులు
- తీరనున్న రైతుల కష్టాలు



సీతారాంతండా గ్రామ శివారులో వరద కాలువపై నిర్మిస్తున్న వంతెన

చిలుకూరు : మండలంలోని బేతవోలు, సీతారాం తండా, బూరుగడ్డ గ్రామాల రైతుల వంతెన కల సాకారమవుతోంది. రూ.1.50 కోట్ల నిధులతో సీతారాంతండా వద్ద వరద కాలువపై వంతెన నిర్మిస్తున్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో బేతవోలు కోమటి పెద్దచెరువు, వీర్లదేవి చెరువులు నిండి అలుగులు పోస్తుండడంతో నీళ్లు సీతారాంతండా వద్ద వరద కాలువలో కలుస్తున్నాయి. రెండు చెరువుల నుంచి వేర్వేరు మార్గాల గుండా వచ్చే వరద నీటి ఉధృతికి సీతారాంతండా వద్ద వరద కాలువ ఇరుపక్కలా సాగు చేసిన పొలాలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం సీతారాంతండా వద్ద వరద కాలువపై బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పొలాలు మునకకు గురి కాకుండా వరద నీరు సాఫీగా దిగువకు హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ చెరువుకు చేరుకుంటుంది. అదేవిధంగా మూడు గ్రామాల రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు వీలుగా ఉంటుంది. సీతారాంతండా నుంచి హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ డొంక రోడ్డుకు చేరుకునేందుకు మార్గం సగమం అవుతుంది.

రెండు నెలలుగా నిర్మాణ పనులు..

కాగా, వరద కాలువపై వంతెన నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్నారు. ఈవిషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలకు విన్నవించడంతో వారు స్పందించి వంతెన నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. దీంతో రెండు నెలల క్రితం వంతెన నిర్మాణ పనులు చేపట్టగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 13 అడుగుల ఎత్తు, 150 అడుగుల పొడవు, 28 అడుగుల వెడల్పు, మధ్యలో నాలుగు ఫిల్లర్లతో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. వంతెనను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

వంతెన నిర్మాణంతో రైతులకు మేలు



సీతారాంతండా వద్ద వరద కాలువపై వంతెన నిర్మించడంతో రైతులకు మేలు జరుగుతుంది. రెండు చెరువుల అలుగుల నుంచి వరద కాలువకు భారీగా వచ్చే నీళ్ల తాకిడికి రైతుల పొలాలు మునిగిపోకుండా ఉంటాయి. ఈ వంతెన మీదుగా పొలాలకు వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది. వెంతెన నిర్మాణం రైతుల కల. నేడు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మా కల నేరవేరుతోంది.

– బుజ్జారి వీరారెడ్డి, రైతు, బేతవోలు

మోదీ పాలనలో దేశ భద్రత బలోపేతం

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

గరిడేపల్లి : మోదీ పాలనలో దేశ భద్రత బలోపేతమైందని, ఆర్థిక వ్యవస్థ స్థిరత సాధించిందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సంకల్ప సభలో ఆమె మాట్లాడారు. గత 11 ఏళ్లలో కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వల యోజన, జనధన్, ముద్రా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల ప్రభావం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుర్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందుతుందని తెలిపారు. ఈ పథకం మోదీకి సామాన్యులపై ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కార్యాచరణ వేగవంతం చేయాలని మహిళల ప్రాతినిత్యాన్ని పెంచాలని, కేంద్ర పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సంకల్ప సభ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాస్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్ అంజయ్య, జనిగల శ్రీనివాస్, పొలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, యడవల్లి చంద్రశేఖర్‌రెడ్డి, చిత్తలూరు సోమయ్య, కాంపాటి రాజు, మేకపోతుల వీరప్రసాద్, అనంత గురవయ్య, నాగసైదులు, మండవ సత్యం, పగిడి రాధాకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంలో విప్లవాత్మకమైన మార్పులు

హుజూర్‌నగర్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక దేశవ్యాప్తంగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్, జిల్లా నాయకుడు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం హుజూర్‌నగర్‌లో పట్టణ స్థాయిలో నిర్వహించిన సంకల్ప సభలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కె.నాగరాజు, జి.గోపి, ఎం.లక్ష్మణ్, జి.రవి, బలవంత్ సింగ్, నాగరాజు, రంగనాథ్, జగన్, నరసింహారావు, ఉపేందర్ పాల్గొన్నారు.

పెన్షన్ రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర



నూతన పెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలని కరపత్రం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హుజూర్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డి ఆరోపించారు. కేంద్రం నూతన పెన్షన్ విధానాన్ని తీసుకురావడం పట్ల పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో గురువారం పెన్షనర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. నూతన పెన్షన్ విధానం ప్రభుత్వ పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. 2026 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వారికి మాత్రమే పీఆర్‌సీ, డీఏలు వర్తిస్తాయనటం ఆక్షేపనీయమన్నారు. అంతకుముందు రిటైర్ అయిన వారికి కూడా పీఆర్‌సీ వర్తించాలని, డీఏ పెంపు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఈనెల 23న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు ఎంబి దేవదానం, ఎస్ రఘునాథ్, వేముల వెంకటేశ్వర్లు, పారుపల్లి చంద్రశేఖర్, ధర్మారి వెంకటేశ్వర్లు, ఎల్.సత్యనారాయణ, చెన్న సైదులు, నూకల విద్యాసాగర్, తాటి ప్రభాకర్ రెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు, ముక్క మధుసూదన్, పీఎల్ఎస్ రెడ్డి, ఎల్ వెంకటేశ్వర్లు, గురవయ్య, అల్వాల చంద్రయ్య, అంజయ్య, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నడిగూడెం : బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నడిగూడెం : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేరెడువాయి నుంచి దుబ్బనర్సింహులగూడెం వరకు రూ.4.40 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశా, మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, మాత్ర నాయక్, చినవెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నడిగూడెం : మోతె మండలం ఉర్లుగొండ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లంజపల్లి కృష్ణ (48) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి



బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

గరిడేపల్లి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతోందని మాజీ సర్పంచ్ మూరగుండ్ల విజయసీతారాంరెడ్డి అన్నారు. మండలంలోని కల్మల చెరువు నుంచి పాలకవీడు బీటీ రోడ్డు పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానయ్య, మూలగుండ్ల సీతారాం రెడ్డి, ఆరే కృష్ణారెడ్డి, మీసాల యోహాన్, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ముత్తయ్య, కృష్ణప్రసాద్, సుధాకర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెలిదండ బస్సు పునరుద్ధరణ

సాక్షి ఎఫెక్ట్..

మునగాల : మునగాల మండలంలో పలు గ్రామాలకు బస్సు సేవలు లేకపోవడంతో ఈనెల 15న సాక్షి దినపత్రికలో 'ఆర్టీసీ సేవలు కరువు'అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు కోదాడ డిపో మేనేజర్ స్పందించారు. గురువారం కోదాడ ఆర్టీసీ డిపో నుంచి వెలిదండ బస్సును పునరుద్ధరించారు. ఉదయం, సాయంత్రం వేళలో ఒక ట్రిప్పు చొప్పున బస్సును నడపనున్నట్లు డిపో అధికారులు తెలిపారు. ఈ బస్సు పునరుద్ధరణతో వెలిదండ, నర్సింహులగూడెం, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం , కొక్కిరేణి, విజయరాఘవపురం, రేపాల గ్రామాలకు చెందిన ప్రజలతో పాటు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన సాక్షి పత్రిక యజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్ : రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సేవ చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అభినయ్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని 15వార్డులో గల ప్రాథమిక పాఠశాలలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాజాన్, షాబుద్దీన్, షఫీ, హెచ్ఎం భూపాల్‌రెడ్డి, విజయ్ ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అధ్యక్షతన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా సెంటర్‌లో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల ముఖ్య నాయకులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, బి.రామారావు, లచ్చుమల్ల నాగేశ్వరరావు, అజీజ్‌పాషా, సుబ్బరాజు, సైదామేస్త్రి, వి.కృష్ణ, సావిత్రి, కోడి ఉపేందర్, కె.మహేష్, యోహాన్, ముక్కంటి, శివ, పుల్లయ్య, మజీద్, శ్రీను, అమర్‌నాథ్ రెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జక్కుల వీరయ్య, చంద్రశేఖర్, క్రాంతికుమార్, రాములు, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు, నాయకులు

ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సాధనమే యోగా



నేరేడుచర్ల : ఆసనాలు వేయిస్తున్న యోగా గురువు వేణుగోపాల్‌రెడ్డి



హుజూర్‌నగర్ : యోగా ప్రాముఖ్యతను వివరిస్తున్న శిక్షకుడు రామారావు

హుజూర్‌నగర్ : శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అద్భుతమైన సాధనమే యోగా అని ఆయుష్ యోగ శిక్షకులు రామాంజిరెడ్డి, ఎం.రామారావు తెలిపారు. గురువారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో లింగగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ నాయక్, సీహెచ్ఓ పద్మ, నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యోగా గురువు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం నేరేడుచర్లలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఆవరణలో యోగా ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం స్థానిక సరస్వతి శిశు మందిర్ ఆవరణలో ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు యోగా, ధ్యానం వంటివి చేయించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రముఖులు హాజరు కావాలని కోరారు.

ఊర చెరువు స్థలం ఆక్రమణకు యత్నం



చెరువు స్థలం ఆక్రమణకు యత్నిస్తున్న వారితో వాగ్వాదం చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఊర చెరువు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడి, ఆక్రమణకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీల నాయకులు నరసింహారావు, శీలం సైదులు, ములకలపల్లి రాంబాబు, ములకలపల్లి సీతయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ముత్యాలమ్మ ఊర చెరువు స్థలాన్ని ఆక్రమించి పెన్సింగ్ వేస్తున్న వారితో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని 240 సర్వే నంబర్‌లో కోట్ల రూపాయల విలువ చేసే ఊర చెరువు స్థలాన్ని కొందరు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. పురాతన కాలం నాటి శివాలయం, గ్రామదేవత ముత్యాలమ్మ ఆలయాల మధ్య ఉన్న ఊరచెరువు బతుకమ్మ ఘాటు వద్ద భూమిని కబ్జా చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసీల్దార్ నాగార్జునరెడ్డిని వివరణ కోరగా స్థలాన్ని సర్వే చేయగా అది గ్రామ కఠం భూమి అని తేలిందని తెలిపారు. ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అతిసార వ్యాధి నివారణపై అవగాహన

పెన్‌పహాడ్ : ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని అతిసార వ్యాధి నివారణకు కృషి చేయాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అతిసార వ్యాధి నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏఓ అనిల్‌కుమార్, ఏపీఓ రవి, కార్యదర్శి నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిఫా పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం

కోదాడరూరల్ : కోదాడకు చెందిన సజ్జా సూర్యనారాయణ 4వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని హుజూర్‌గర్ రోడ్డులో గల సరోజని ఏజెన్సీ ఎదుట గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ ప్రారంభించి మాట్లాడారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సజ్జా త్రివేది, హైమావతి, నరేష్‌కుమార్, సరోజిని, మోహన్‌రావు, నాగమణి, ధనమూర్తి ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో గురువారం కోదాడ పట్టణానికి చెందిన యాదా శ్రీనివాస్ –రాణి దంపతుల మనుమడు నియాన్స్ పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానం చేశారు. కార్యక్రమంలో యాదా విజయ్ –ప్రత్యూష, వాసవీక్లబ్ ఐఈసీ ఆఫీసర్ వంగవేటి వెంకట గురుమూర్తి, ఐఆర్‌సీ పచ్చా గీతాదేవి, వాసవి, వనిత క్లబ్ అధ్యక్షురాలు వెంపటి నాగలక్ష్మి, సభ్యులు వంకాయల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో..

మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయం ఆవరణలో గల శ్రీషిర్డీ సాయి మందిరంలో గురువారం మండల కేంద్రానికి చెందిన గడ్డం వెంకన్న –వెంకటమ్మ కుమారుడు అజయ్ –వీరలక్ష్మి కుమారుడు తేజేశ్వర్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు సాయిమందిరం నిర్వాహకుడు దేవినేని రవికుమార్ తెలిపారు.

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

హుజూర్‌నగర్ : అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, అధ్యక్షుడు ఇందిరాల నరేష్ అన్నారు. ఈమేరకు గురువారం పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు వినతి పత్రాలు అందజేశారు. సంఘం నాయకులు అనిల్, శంకర్, గోపి, రాము, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన వజ్రాల కమలమ్మ (56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలిది నిరుపేద కుటుంబం. గురువారం బాధిత కుటుంబానికి సీతారామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లెపు శ్రీనివాస్ 25 కిలోల బియ్యం , నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో జూలూరి వెంకటాచారి, పల్లపు తిరుమలేష్, పల్లపు నాగరాజు, గుంజ మురళి పాల్గొన్నారు.

బాదె రాముకు నివాళి

కోదాడరూరల్ : పేద ప్రజల పక్షాన పోరాడిన నాయకుడు బాదె రాము అని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. గురువారం పట్టణంలోని లాల్ బంగ్లాలో బాదె రాము 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వి.నరసింహారావు, మైసయ్య, విజయ్, వీరబాబు, కొండలు, గోపి, రవితేజ, ఖాసీం, సురేష్, సలీం ఉన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మునగాల : వచ్చే నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ మాదిగ కోరారు. గురువారం మండలంలోని వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాలలోని హరిజన కాలనీలలో ఎంఎస్‌పీ మండల శాఖ అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, నాయకులు జిల్లేపల్లి నాగయ్య, చింత సైదులు, వీరబాబు, లింగయ్య, జిల్లేపల్లి వీరబాబు, శ్రీను, వెంకన్న, సువార్త, రామనరసమ్మ, శ్రీకాంత్, రామ్‌చరణ్, ప్రభుదాస్, చిన వెంకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న వేపూరి రాజు

నడిగూడెం : మండలంలోని శ్రీరంగాపురంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె నిర్మాణానికి గురువారం ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి వేపూరి రాజు శంకుస్థాపన చేశారు. ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్‌కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోష, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ యలమర్తి రాము, గ్రామశాఖ అధ్యక్షుడు కందుకూరు మధు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ పఠనా దినోత్సవం



పుస్తకాలను ప్రదర్శించి, చదువుతున్న విద్యార్థులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ పఠనా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల గ్రంథాలయ పుస్తకాలను ప్రదర్శించారు. హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నర్సింహారావు, నాగమణి, ఆఫ్రాజ్, భానుమతి, జానయ్య, వెంకట్‌రెడ్డి, బికోజీ, ఉన్నారు.